# నీచేతను నాచేతను

కృష్ణునికి గర్వించేవారి గర్వభంగం చేయటం వినోదమిచ్చేది. వీరూ వారూ అనిలేదు. గరుడగర్వభంగం బలరామ గర్వభంగం, సత్యభామ సరేసరి. తులాభారం ప్రసిద్ధకెక్కింది. అత్త కుంతిని నేర్పుగా కర్ణునివద్దకు పంపాడు బావ ధర్మరాజుకీ అంతే. "అశ్వద్ధామ హతఃకుంజరః" అనమన్నాడు "కుంజరః" అనేసమయానికి కంచు తప్పెటలు మ్రోయింపజేశాడు ద్రోణునికి కుంజరః అనేది వినబడలేదు. పుత్రా చిరాయువనుకొంటి అని ఒరిగిపోయాడు. దృష్టద్యుమ్నుడొచ్చి గురువు గొంతు కోశాడు అలాగే ద్రౌపదినీనూ తాను అక్షయపాత్ర తెల్లగాతోముతానని గరవడేడట దూర్వాసుడు పాండవుల నవమానించాలని వచ్చాడు, పన్నెండుగంటలు దాటాక భోజనం చేయాలనే ఆలోచన చేశాడు. పన్నెండు దాటాక అక్షయపాత్ర యేమీ యివ్వదు. కృష్ణునికి దూర్వాసుని ఆలోచన తెలుసు.

ద్రౌపదీ! అకలి కూరముక్కైనా చాలు అని నేలమీదపడి తన్నుకోసాగాడు. పన్నెండు దాటిందని చెపితే వినిపించుకోడు చేసేదిలేక, అయినా చూతామని, ద్రౌపతి లోపలికెళ్ళి బోర్లించి వున్న అక్షయపాత్రి తిరగదీసి చూసింది అరటి కాయకూర ముక్క పాత్రికతుని కనిపించింది. అదితెచ్చియిచ్చింది.

కృష్ణుడు ఆకూరముక్కతిని లేచి కూచున్నాడు. మంచి నీళ్లుతాగాడు. స్నానాలు ముగించి వస్తున్న దూర్వాసునికీ ఆయనతో కూడా వచ్చిన మునులకీ పొట్టలుబ్బిపై, కృష్ణుడొచ్చి, విస్తళ్లలో వడ్డించారు, తినటానికి రండి అని ఆహ్వానిస్తూ వేగిరపెట్టాడు, దూర్వాసుడూ తక్కినవారూ దణ్ణాలు పెట్టారు.

కృష్ణా! పొట్టచీల్చినా, గొంతులోకి అన్నం మెతుకులు నీళ్లూ తన్నితన్ని వస్తున్నాయి. వచ్చి భోజనం చేయలేము. మమ్మల్ని యీలా పోనీ! అని వెళ్లిపోయారు.

యుద్ధం ముగిసింది అర్జునుడు కర్ణుని తాను చంపగలిగానని గర్వపడ్డాడు, అలాగే మాట్లాడాడు కృష్ణుడు నవ్వాడు.

నీ ఒక్కడివల్లా కర్ణుడు చావలేదు అర్జునా! నీ చేతను నా చేతను వరమడిగిన కుంతిచేత వాసవుచేతన్, భార్గవరాముడు, మరొక బ్రాహ్మడు ఆరుగురు అన్నాడు.

కర్ణుడు నాగాస్త్రం ప్రయోగించి నప్పుడు, అది అర్జునుని మదుటికి తాకకుండా, అతని తలపై వున్న కిరీటానికి తాకేట్టు కృష్ణుడు తానుతోలుతున్న రథాన్ని కుంగదీశాడు. నాగాస్త్రం కిరీటానికి తాకి నేలమీదపడికాలిపోయింది. కృష్ణుని సలహామీద కుంతి వెళ్లి, కర్ణునికి వాని జన్మ రహస్యం చెప్పింది. నేను నీ తల్లిని, పాండవులు నీతమ్ములు కర్ణునిలోని మాతృప్రేమా, భాతృప్రేమాపైకి వచ్చాయి.

కన్నతల్లిని చూచాను. ఆమే నాదగ్గరకి వచ్చింది. అది మహత్భాగ్యం, నాకు అర్జునునిమీద తప్పితే, తక్కిన తమ్ముల మీద పగలేదు. తక్కినవారు చేతికందిలా వదిలేస్తాను. అనినీకు వరమిస్తున్నాను. అర్జునునికి కృష్ణుని అండదండవున్నది. ఓవేళ అర్జునుడు నాచేలో హతుడైతే నాతోకలిసి నీకు అయిదు గురు కొడుకులుంటారు. అని పూరడించి పంపాడు.

కర్ణుడు భార్గవరాముని వద్ద, తాను బ్రాహ్మణుడనని చెప్పి విలువిద్య నేరుస్తున్నాప్పుడు, ఒకరోజున గురువు కర్ణునితొడపై తలవుంచి నిద్రిస్తుండగా, యింద్రుడు కుమ్మరి పురుగై వచ్చి కర్ణుని తోడకిందచేరి తొడతొలిచాడు రక్తంకారి గురువు భుజం తడిసింది. ఆయనలేచిచూచాడు. రక్తమెక్క డిదీ? అనడిగితే పురుగుకుట్టింది, "అన్నాడు కర్ణుడు," నన్నెం దుకు లేపలేదు? నువ్వు బ్రాహ్మడివికావు. బ్రాహ్మడికింత వోరిమివుండదు. నువ్వు నన్ను మోసగించావు, నేనునీకు నేర్పిన అస్త్రం సమయానికి నీకుగుర్తురాదు అని పంపేశాడు.

ఇంద్రుడు బ్రాహ్మడిరూపంలో వచ్చి కర్ణుని అతని కవచ కుండలా లిమ్మని దానమడిగాడు. సూర్యుడంతకు ముందే వచ్చి "అవియివ్వగానే మృత్యువువస్తుంది. ఇవ్వద్దు అవచ్చేది ఇంద్రుడు." అని చెప్పినా బ్రాహ్మడడిగితే యివ్వను అనలేను అన్నాడు కర్ణుడు అలా అయితే యేదైనా తీసుకు నియివ్వ ఇచ్చిపుచ్చుకోటంలో అగౌరవంలేదు అవి జన్మతః వున్నవి నీక్షేమంకోసం చెప్పాను, అని సూర్యుడు వెళ్లిపోయాడు.

మొత్తం మీద కర్ణుడు దైవోపహితుడని తేలింది. కవచ కుండలాలు ఒల్చి యిచ్చి, యింద్రుడిచ్చిన శక్తి అనే అస్త్రం ఘటోత్కచుని మీద విసరటంతో అదీ పనికిరాలేదు.

2

కృష్ణారావు గొప్ప ఆశయుల కలవాడు. ఆస్తివున్నది దళితులకోసం బడి పెట్టాడు వారికి వుచిత విద్యాసౌకర్యం కలగ జేశాడు, తక్కిన వర్ణాలవారులవారూ చదవచ్చా బడిలో.

మెల్లిగా కాలేజీ ఓపెన్ చేశాడు. ప్రభుత్వం గుర్తించించి ఫండ్స్ శాంక్షనై నై. డిగ్రీకాలేజి అయింది.

మొదటి నించీ అయనబడిలోనే చదివి, అయనశిష్యుడై కుడిభుజమై, డిగ్రీతెచ్చుకుని, ట్రయినింగ్ అయి లెక్చరరైనాడు అర్జున్, కాలేజీస్టాఫ్‌లో మంచిపేరు తెచ్చుకున్నాడు.

ఒకరోజున శలవు రోజున, గురువు ఒంటరిగా అందినప్పుడు, తనకడుపులోని బాధనణచలేక గురువు దగ్గరచనవున్నాది గదా అని అడిగాడు.

నవనీతం పెళ్లియెందు కాగిపోయింది గురూ! నేనామెను పెళ్లి చేసుకుందా మనుకున్నాను. కాని నేనామెకు తగను అనుకుని ఆమెనడగలేదు. అలా యెందుకైంది? అన్ని నిందలేమిటీ అవన్నీ నమ్మదగినవిగా లేకపోయినా వినలేకపోయినాను, అంతగాయెందుకు నవ్వులపాలైంది. నేనే అడిగివుండాల్సింది. ఒప్పుకునేదేమో దయగల అమ్మాయి. అడిగివుంటే బాగుండేదేమో అనిపిస్తుంది గురూ!

వాళ్లిద్దరూ కాలేజీ పార్క్‌లో సిమెంట్ బెంచ్‌మీదున్నారు సాయంకాలం అయిదయింది. తోటమాలి గొప్పుతవ్వి వెళ్లిపోయాడు.

కృష్ణారావన్నాడు. నీమనస్సులోని కోరికానేనూ పసిగట్టాను అర్జున్. ఆమెకు సాయపడుతూ వచ్చావు పెళ్లియెందుకాగిపోయిందనా అడుగుతున్నావూ? "నిచేతను నాచేతను? అని పకాపకనవ్వాడు కృష్ణారావు

అంతనవ్వేలా వస్తుందిసార్! నవనీతం యివ్వాడు నవ్వదు. యెవరితో ఫ్రెండ్లీగావుండదు. ఫార్మల్‌గా మాట్లాడుతుంది యెక్కడన్నా కంటబడినా తలొంచుకుపోతుంది దూరానే కంటబడితే దోవమార్చేసి మరోదోవన వెళ్ళిపోతుంది. అన్నాడర్జున్. విచారంగా చూశాడు.

నేనుకారణ మెట్లా అయినాను గురూ! పెళ్లంటూ జరిగి వుంటే, నాకు అహ్వానం రాకపోయినా. నేనేవెళ్ళిపెళ్లి పన్లలో సాయపడేవాడిని నవనీతం పెళ్ళని వినగానే సంతోషించేవారిలో మొదటి వాడినినేనూ.

అదినిజమేననుకో అర్జునస్ నేను! నీసందేహనివృత్తి చేయాలనే చూవుతున్నాను, చెపుతున్నాను సుమా అని కృష్ణారావు తనచేతినంచీ జిప్‌లాగి ఫోటోలందించాడు అర్జున్‌కి.

అప్పటికి కా యెండపోలేదు. అర్జున్ ఆత్రంగా ఫోటో లందుకుని చూశాడు. సూర్యునిలేత కిరణాలు ఫోటోలమీదబడి బాగా కనిపించాయి. మనసు వికలమైంది. పడిపోతానేమో అనుకున్నాడు ఒక్కొక్కటే చూచాడు.

మొదటిది అర్జున్ నవనీతం పక్కపక్కగా నడుస్తూ ఒకరినొకరు చూసుకుంటూ నవ్వుకుంటూ. వూసులాడుకుంటూ వెళ్తున్నారు రెండవది పార్క్‌లో ఒకరినొకరు అనుకుని కూచుని పచ్చగడ్డి తుంపిపోస్తున్న చిత్రం. మూడవది అర్జున్ నవనీతం యింటివాకిలి మెట్లెక్కుతున్నాడు. యెదురుగా నవనీతం నవ్వుతూ ఆహ్వానిస్తున్నది. నాలుగవది స్విమ్మింగ్ పూల్లో బేరింగ్ డెస్‌లో నవనీతం. ఒట్టునే అర్జున్, అతనిచేతిలో

ఆగ్ఫా కామెరా. అయిదు. బెడ్‌రూమ్‌లో వారిద్దరూ. ఆరు అర్జున్ భోజనం చేస్తున్నాడు నవనీతం వడ్డన చేస్తున్నది.

అర్జున్ నీరసించాడు, లేచిఫోటోలిచ్చేశాడు. ఆశ్చర్యం కలిగినట్టు గురువు వంకచూశాడు. తల వంకించాడు. దూరానికి చూశాడు మొహాన సూర్యకిరణాలు పడ్డాయి గడ్డం మీదరాచుకుని పెదిమలు బిగించాడు,

ఇందులో సత్యం లేదుసార్. ఇది ట్రిక్ ఫొటో గ్రఫీ ఇలా తీసి బెదిరించి డబ్బు గణిస్తున్న ఫోటోగ్రాఫర్ నాకు తెలుసు, ఈవూళ్లోనేవున్నాడు. అలా డబ్బుగణించం తప్పని నేనతనికి చెప్పాను. అదిహానిచేస్తుంది అని తెలియజెప్పితే అతను మూర్ఖంగా జవాబిచ్చాడు గురూ! యెంతమంది ధర్మమార్గాన వెళ్లిడబ్బు సేప్‌చేసి మేడలు లేవదీస్తున్నారు? అని తేలిగ్గా తీసి పారేసినట్టు చెయ్యితిప్పాడు గురూ. కాని యీ ప్రయోగం నా మీదే చేస్తాడనుకోలేదు. అంతేగాదు గురూ మరోసంగతి. మనిషినిపోలిన మనిషి వుంటాడు. గురూ. జాన్‌ట్రావోల్టాలాగా వుండే అబ్బాయి పాతికేళ్లనాడీవూళ్లోనే వున్నాడు, తెలుగు, తమిళంలో నటించేటాప్‌స్టార్ లాంటివాడీవూళ్లోనేవున్నాడు స్వీట్సు షాపునడుపుతున్నాడు. అతనేన్యాయంగా కొన్నిచేస్తాడు మీకు కావాలంటే అనుమానం తీరేందుకుచూపిస్తా నార్త్ఇండియన్ స్టార్‌లాంటివాడు చాలాదగ్గరపోలికల గలవాడు మాబంధులే వున్నాడండి. నేనుయెప్పుడైనా తోడుగా నవనీతం వెంటవెళ్లినా దూరాన్నించే వెనక్కుతిరిగి వెళ్ళేవాడిని. మీరు వినలేదేమోగురూ నికొలాస్ అండ్ అలెగ్జాండ్రా అనేపిల్మ్తీయబోతూ స్టార్స్‌కోసల

వెతికితే నికొలాస్ పోలికలుగల మనిషి తేలిగ్గా దొరికాడట అలెగ్జాండ్రా పోలికలుగ స్త్రీ ఆలస్యంగా అయినా దొరికిందట అంతేగాక గురూ మనవాళ్లోనే హైక్లాస్ పెద్దమనిషి హిచ్‌కాక్ పోలికలుగలవాడు మంచిజాబ్‌లో వున్నారండి మీకు చూపిస్తా. నేనీఫోటోగ్రాఫర్ని కలుసుకోవాలి. అని ఆవేశపడ్డాడు. అర్జున్

కూచో అర్జున్! నువ్వు ఆవేశపడుతున్నావు. నేను మొదటే చెప్పాను. నువ్వడిగినదానికి సమాధానం చెపుతున్నానంతేనని. చర్యతీసుకోవాలనిగాదు. ఆచిత్రాల్లోని మనుషులెవరో తెలుసుకుని యేమి చేయుగలవు? అసలు ఆఫోటోగ్రాఫర్ని డబ్బిచ్చి యెవరైనా ప్రోత్సహించారేమో. ప్రోత్సహించినవాడు డబ్బున్నవాడేమో. ఫోటోగ్రాఫర్ అమ్ముడుపోయాడేమో లేకకాపాడేవారున్నారేమో అన్నాడోదార్పుగా తానే అర్జున్ని చెయ్యిపట్టుకుని కూచోబెట్టాడు.

అర్జున్ స్థిమితపడ్డాడు అదీ నిజమేకావచ్చు గురూ. అలా చూస్తే ఆ అమ్మాయి నవనీతం గాదు. ఋజువుచేయచ్చు. మళ్లా నిలబడినడుమునచేతులుంచుకున్నాడు.

"నాచేతను" అన్నారుగురూ. మీరుగూడా కారణమంటారా. మీబడిలో, మీకాలేజీలో చదివిందే. మంచిపేరు తెచ్చుకున్న స్టూడెంట్ అన్నాడు బాధగా.

నేను చేయాలని చేయలేదు అర్జున్. ఆవేశం తగ్గిందా. సూర్యునికి తీవ్రత తగ్గి ఆయనకిరణాలూ చల్లబడ్డాయి. కళ్లు పొడుస్తున్నట్టు లేవు కిరణాలు పొద్దుకూకే వేళ్ల పొన్నపూవుల

చాయ అన్నారు. సూర్యుడుగూడా ఆహ్లాదమిస్తాడు. నువ్వా యిస్తున్నావు, అలావెళ్లి గోడదగ్గరగా డిశంబర్ చెట్టు దగ్గర కూచుందామురా, రాచబాటా బస్సులూ కనిపిస్తాయి. అనితీసి కెళ్లాడు.

నేను పథకం వేసి చేయలేదు అర్జున్! నన్ను నమ్మాలి. పొరపాటు జరిగిపోయింది. అనిసారీ చెప్పాడు కృష్ణారావు. అర్జున్ కూచుని అడిగాడు,

యెలాజరిగిందీ. మీరు చక్రం తిప్పగలరే. మీపేరే అది చెప్తుంది, అని అడిగాడర్జున్!

అప్పటికి వ్యవహారం చేయిదాటి పోయింది అర్జున్ నామిత్రుని కొడుకొకడున్నాడు. మిత్రుడేమో తాను యివ్వ లేకపోయినా, యియ్యగలవారి దగ్గరకి తీసికెళ్ళి కాలేజీకి ఫండ్స్ వచ్చేట్టుచూశాడు. కొడుక్కేమో నాదగ్గరచనవున్నది. ఒకరోజున వచ్చి తన కొచ్చిన క్లిష్టసమస్య నాముందుంచి పరిష్కరించమన్నాడు.

యేం చేస్తే యీ గండం గడుస్తుందిసార్! నిరపాయ కరంగా పరిష్కరించాలి. మావాళ్లు తీవ్రవాదులు, అఘాయిత్యం చేయటానికి వెనుకాడరు. నాకు పెళ్లితలపెట్టారు, దాని వల్లనేను క్రీతదాసుడిని అవుతాను. నావాళ్లకి మంచిస్టేటస్ లాభం. నా కొక రోగిష్ఠిని నిశ్చయించారు. ఆ అమ్మాయికి బొత్తుగాకల్చర్ లేదు. నేనందం గుప్పెట్లోయిరుక్కుంటాను. ఇది తప్పించు కోటమెలా. అందు నా తల్లిమేనమామా యెప్పటినించో ప్లాన్

వేసి వుంచారు. అదీ లేటుగా తెలిసింది. "అని సగంహాస్యం కలిపిచెప్పాడు.

సులభమే సహదేవ్! నీఫీడమ్ నువ్వు కాపాడు కోవాలంటే మరొకమ్మాయిని చెల్లించాలి. ఆశపెట్టాలి. జాలంవేయాలి. పూరించాలి. ముద్దుచేయాలి. ఒంటరిగా కలుసుకునేట్టు ట్రిక్ చేయాలి, ప్రెగ్నెన్సీ రాగానే చెపేస్తుంది. పెళ్లాడాలంటుంది, అప్పుడే మొహం చాటువేయాలి. డబ్బుపారేయాలి. చేతనైతే మాయం కావాలి దాంతో కొంపలంటుకుని స్కాండల్‌లేచి, పూరు వాడూ కాకిగోలతో నిండిపోతుంది. నిగ్గదీయటానికి నువ్వువుం డవు. బిజినెస్ యింప్రూవ్‌చేసే విధానాలు నేర్చేందుకు విదేశంలో వుంటావు. ఆదీకాకపోతే పెద్దజీతంమీద గల్ఫ్‌దేశంగానీ, సింగ పూర్‌గానీ వెళ్తావు. అలాచేయలేకపోతే, మన్మధుడల్లే నీ అందం వ్యర్థం తిరిగివచ్చి నీవారికందినా శత్రువులకు చాటుగా డబ్బందిస్తే దావాలాడుతూ కాలక్షేపం చేస్తారు. జటిలసమస్య పరిష్కారమౌతుంది. అనినవ్వుతూ చెప్పాను అర్జున్. అక్షరాలా అలాజరిగింది అర్జున్ కానిజాలంలో యిరుక్కున్నది, నాస్టూడెంటె నని తొమ్మిది నెలలు గడిచాక తెలిసింది. అదెట్లా తెలిసిందటే పరీక్షకు హాజరుకాలేను గురూ! అని ఉత్తరం రాసిలోకల్ డెలివరీలో పడేసింది, హాస్పటల్లో వున్నాదని తెలిసింది అర్జున్ సహదేవ్ నాస్టూడెంటునే పావుగా వాడుకుంటాడనీ, నిజంగానే విదేశం వెళ్లగలడనీ వూహించలేక పోయినాను అర్జున్. మళ్లా సారీ చెప్పాడు గురువు.

బాగాచల్లబడి చల్లనిగాలివీచింది. మబ్బులూ వరుగెడు తున్నాయి. సూర్యాస్తమయం కాబోతున్నది. అర్జున్‌పచార్లు చేస్తూ చేతులు వెనకవుంచుకుని అడిగాడు.

మూాడు చెప్తారా గురూ!

నవనీతానికి అంటీవున్నది. ఆపిన్నిని యీాసూ అసూయా పట్టి పీడిస్తువుంటాయి. సహదేవ్ నవనీతంతో తిరుగటం చూసింది. ఈసుతో దహించుకపోయింది. పిన్ని కూతురు పేరు రంభ రంభను సహదేవ్‌కిస్తానని సహదేవ్ తల్లిదండ్రుల నడిగింది వారిద్దరూ తిరస్కరించారు,

యెలా అడుగుతావు చంద్రసేనా. నువ్వు దేనికి ప్రసిద్ధి కెక్కావూ? నువ్వూ నీమొగుడూ తిరుపతివెళ్ళి యాత్రచేసివస్తుంటే ప్రమాదం జరిగింది. అతనికి కాళ్ళు నడుమూ విరిగాయి మనిషి లాగా కనపడతాడంతే అయినా నువ్వు ప్రపంచాన్ని నమ్మిస్తున్నావు, నీచేతిలో అంతడబ్బూ వూరికేనే తిరుగుతున్నదా మొగుడికి వైద్యం ఊరికేనే చేశారా? అని నొవ్వనాడారు,

వారి మాటలకు చంద్రసేన నొచ్చుకోక. యింకా తెలివి వుపయోగించింది మీరు నవనీతన్నెలా చేసుకుంటారు? అదీ నాకూరులాగే భూమ్మీద పడింది దళితులకోసం పెట్టిన బడిలో చదవటమేగాక, కాలేజీలో గూడా చేరి స్వేచ్ఛచలిచూచింది దాన్ని మీరు కోడలుగా యీాయింటికెలా తెచ్చుకుంటారో చూస్తా, అన్నాది

తెచ్చుకోము మీసహదేవ్ మీఅనుమతిలేనిదీ యెవర్నీ చేసుకోడు అసలూ వాడిని పెళ్లికి సుముఖుడిని చేసేప్పటికే మీతల ప్రాణం తోక్కొస్తున్నాది మనిషి అందితేనా? ఇంటర్వ్యూలో వున్నాడని వుడాయిస్తాడు పెద్ద పెద్దవుదోగాలకి దరఖాస్తులు పెట్టాడుట అని భరోసా యిచ్చినట్టుచెప్పారు అన్నాడు కృష్ణారావు

ఆర్జున్ విలబడిచూశాడు కొంతవినోదం కలిగింది.

నాలుగు విందామా గురూః అన్నాడు తలవంచాడు.

సహదేవ్‌కి మేనమామవున్నాడు, వాడికిషడ్డకుడున్నాడు ఆడషడ్డకుడికి ఒక్కతేకూతురు. ఆకూతురు మందులవాడకంమీద బతుకుతున్నాది. ప్రైవెట్‌గా పరీక్షలు రాస్తుంది. పిల్లకు పెళ్లి చేసి అల్లుడిని యిల్లరికం తెచ్చుకోవాలని చూస్తున్నాడు షడ్డ కుడు. ఆయన పొలిటీషియన్. పార్టీలోవున్నాడు. ఓట్లు వేయించగలడు. ఓట్లుచీల్చగలడు. హస్తినాపురంలో నివసి స్తున్నాడు. పేరు ప్రఖ్యాతులున్నాయి. వాసవ్. వాసవికళ్యాణ మంటపమని హస్తినాపురంలో కట్టిస్తున్నాడు. దానిమీదవచ్చే అద్దెల మీద బతకాలని ఆలోచన ఫండ్స్ షడ్డకుడు సమకూరు స్తున్నాడు షడ్డకుని ఆలోచన విన్నాడు. తనమేనల్లుని వాసవ్‌ని యిల్లరికం తెచ్చుకోవచ్చని హామీయిచ్చాడు. ఒప్పిస్తాన న్నాడు వాసవ్. అందతావిని సహదేవ్ నాసలహాపొందాడు. మేనల్లుడేంచేస్తున్నాడో తెలిసింది వాసవ్‌కి. ఆపెళ్లి జరక్కుండా నేశాడు, ఆఫోటోలు తీయించింది వాసవ్, కాపీలు తీయించి సహదేవ్ తల్లిదండ్రులకీ, సహదేవ్‌కీ, నాకూ. పోస్ట్‌ద్వారా అం దేట్టు చేయగలిగాడు వాసవ్. అనియెటోచూశాడు కృష్ణారావు, సూర్యాస్తమయమైంది కాని యింకా వెల్తురున్నది.

అర్జున్ నోరుదెరిచాడు. చేతులు వేలాడినై

యెంతపాపానికైనా వొడిగడతారన్నమాట కవచకుండ లాలడిగి తీసుకున్నాట్టే ఉన్నదీ అధర్మం అనిగొణిగాడు.

కృష్ణారావు నవ్వుముఖంతో అడిగాడు.

తక్కినవీ చెప్పేదా?

అర్జున్‌కి ఆసక్తి తగ్గిపోయినా అన్నాడు. కానీయండి ఈమాటు చేతులు ముందుకు కట్టుకుని వచార్లు చేస్తున్నాడు.

నవనీతం జన్మకారకురాలు కొంత పేరు ప్రఖ్యాతీ సంపాదించ గలిగింది. సహదేవ్ ఫ్రెండ్స్ సహదేవుతో ఆమె ప్రతిష్ఠ నవ్వుతూ చెప్పారు. వారికి పెళ్లి అవాలని లేదు.

మీత్తగారికి డబ్బు మనిషనీ. నిలువుదోపిడీ దోస్తుందనీ పేర్లున్నాయి మిత్రమా. నిన్నూ దోస్తుందేమో. సహదేవ నవ్వాడు అతనికిలాభించి, పేరు వడినామెకి డబ్బు అలదించి. యెవరేమన్నా లెక్కచేయద్దు వినట్టుండాలి నేను నవనీతాన్ని వదిలేయను పెళ్లి జరిపారంటే మీకేవష్టం అపాయంగూడానూ నవనీతం తమ్ముడి చదువు ఆగిపోతుంది రహస్యంగా వుంటేనే లాభం అని అత్తగారి చెవులో యిల్లుకట్టుకుని జోరీగలాగా చెప్పి అడిచివుంచగలిగాడు. ఆమె దాహోర్తి తీరుతున్నాడిగాదూ, అరు అంటూ కృష్ణారావు లేచాడు అర్జున్ బుజంతట్టాడు.

వినలేవేమో అర్జున్ అన్నాడు

వింటాగురూ! విశ్వరూపం చూస్తునట్టూ తెలివినబడు తున్నట్టూ ఉన్నది అన్నాడర్జున్.

సహదేవ మేనత్తకూతురు వృధ వాడిమీద ఆశపెట్టు కున్నది కానితల్లీదండ్రీ వేరేవాడికిచ్చారు ఆ అబ్బాయి స్టూడెంట్సు అల్లర్లలో కత్తిపోటుకు గుర్రైపోయాడు. యేదో యెలెక్షన్ యూనియన్ ప్రెసిడెంటీమో అదివిని సహదేవ గేలిచేశాడు చూశావావృధా! నిన్ను పెళ్లాడితే నేను పోయేవాడిని పెళ్లాడలేదు

గనకబతికివున్నావు అవృధకు నవనీతం తెలుసు. దీనికా మన్మధుడంటి సహదేవ్ మొగుడూ! అని అసూయపుట్టి పనివేళ నవనీతాన్ని కలుసుకుని చాడీలు చెప్పింది వృధ.

సహదేవుకి నీవంటి వాళ్లింకావున్నారు నిన్ను చేసుకోడు ఆమాటకొస్తే యెవర్నీ చేసుకోడు వాడిరక్తం మంచిదిగాదు నువ్వు వాడినిచేసుకోకు. చెప్పిన అబద్ధం చెప్పకుండా చెప్ప గలడు నీతితక్కువ నువ్వు ముందు ముందు యేడుస్తావు ఆత్మ హత్యకుపాల్పడచ్చు అని నవనీతాన్ని నొప్పించిటమేగాక, అందమైన అమ్మాయిల్ని తెచ్చి చెప్పించింది సహదేవ్ రహస్యంగా పెళ్లాడిదాచగలడు చిలవలు పలవలు కల్పించి, నువ్వాదబుకేలొంగావు అని నొవ్వనాడి వెళ్లారు.

సుడిగుండంలో పడిన నవనీతం. పసికూనను చూసుకుని, "నా కర్మ" అనుకుని సరిపెట్టుకుని, రేట్టి తిరుగుతుంటే చూస్తున్నట్టుండిపోయింది. అని ముగించి చేయితీసేశాడు కృష్ణారావు.

అర్జున్ "నమస్తేగురూ!" అంటూ పరుగెత్తుకెళ్లి రాచబాట యెక్కి. ఆగకుండాపోతున్న సిటీబస్ వెంటవేగంగా పరుగెత్తి హేండిల్‌పట్టుకుని యెక్కాడు. అక్కడున్న మరోయువకుడు చేయూతయిచ్చి పైకిలాగాడు.

చీకటిని గెలిచేస్తూ లైటులు వెలిగినై, బస్‌లోనూ దీపం వెలిగింది.

దూసుకు పోతున్న సిటీబస్‌ను చూశాడు. కృష్ణారావు.